# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 24 మార్చి 2024 8పేజీలు

### భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో...

## మతోన్మాద శక్తులను ఓడిద్దాం

### నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఓడిద్దాం

**- ఏ.రామానాయుడు**

విశాలాంధ్ర- తిరుపతి : సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దాం:కుల మతాలకు అతీతంగా స్వాతంత్ర ఫలాలను అందరికీ అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం:ఏ ఐవైఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఏ ఐ వై ఎఫ్ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో ఏ రామానాయుడు తిరుపతిలోని భగత్ సింగ్ విగ్రహం వరకు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ మాధకద్రవ్యాలను నిర్మూలించాలని, ఇంక్విలాబ్ జిందాబాద్.... భగత్ సింగ్ అమరేహే అనే నినాదాలతో భారీ యువజన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయ బడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకా రులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. ప్రజలలో మత మౌఢ్యాన్ని పెంచే ధోరణలుని భగత్ సింగ్

2లో

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**- తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ**

**విశాలాంధ్ర- తిరుపతి :** ఎండా కాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టాలి అని, ఉపాధి హామీ పథకం పనుల్లో ఎస్సీ ఎస్టీ కుటుంబాల కవరేజీ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయం నుండి సిఎస్ కేఎస్ జవహర్ రెడ్డి పలు జిల్లాల కలెక్టర్లతో ఎండాకాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు, ఉపాధి హామీ పథకం కార్యక్రమం ద్వారా కూలీలకు ఉపాధి పని దినాలు కల్పించడం వంటి పలు అంశాలపై సమీక్షించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి నివారణ కొరకు కంటింజెంట్ ప్రణాళికలు సిద్ధం చేశామని, బోర్ల ఫ్లషింగ్ 203, డీపెనింగ్ కొరకు 456 ప్రతిపాదనలు 72.31లక్షలకు పంపడం జరిగింది అని, ఉపాధి హామీ పథకం అమలు లక్ష్యాల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఎండాకాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు అధికారులు పక్కా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. పట్టణాలలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు పూర్తిగా నింపేలా, మల్టీ విలేజ్, హ్యాబిటేషన్

2

---- ప్రతి కార్యకర్తకి ----

## టిడిపి అండగా ఉంటుంది

**- వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఓదార్చిన నారా భువనేశ్వరి**

విశాలాంధ్ర - వాకాడు : మండల పరిధిలోని తిరువూరు గ్రామానికి చెందిన పిడుగు వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ అభిమానిగా ఉండి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం తో వెంకటేశ్వర్లు ఆయన అరెస్టును జీర్ణించుకోలేక మనస్థాపానికి గురై మృతి చెందడంతో నారా భువనేశ్వరి ఆ కుటుంబాన్ని శనివారం పరామర్శించి ఓదార్చారు. ఉదయం 11:30 గంటలకు తిరుమూరుకి చేరుకున్న భువనేశ్వరి వెంకటేశ్వర్ల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వెంకటేశ్వర్లు భార్యను కుమారున్ని కుటుంబ సభ్యుల్ని దగ్గరకు చేర్చుకొని మీ కుటుంబానికి టిడిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని చంద్ర బాబు నాయుడు ని అరెస్ట్ చేసిన సమయంలో ఆయన మీద ఉన్న అభిమానంతో వెంకటే శ్వర్లు దిగులు పడి మృతి చెందాడన్న వార్త తమకు తెలియగానే తమను ఎంతగానో కలిచి వేసిందని ఎలాగైనా ఆ కుటుంబాన్ని హెూదార్చి వారికి భరోసా ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ నాడు తిరుమూరుకి రావడం జరిగిందని భువనేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి గ్రామస్తులతో మాట్లాడుతూ 5 సంవత్సరముల పాటు ఈ రాష్ట్రంలో అరాచక పాలనలో ప్రజలు మగ్గుతున్నారని రానున్న ఎన్నికలలో ఈ దుర్మార్గపు పాలనకు బుద్ధి చెప్పి జనసేన,బిజెపి,టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకొని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఓటరుపై ఉందని ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తిం చుకోవాలని భువనేశ్వరి తెలిపారు.ఆమె వెంట గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్,వాకాడు టిడిపి అధ్యక్షులు దువ్వూరు మధు సూదన్ రెడ్డి,చిట్టమూరు టిడిపి అధ్యక్షులు గనపర్తి కిషోర్ నాయుడు,బిజెపి మండల అధ్యక్షులు కళావల్లి ప్రసాద్, వాకాడు మాజీ జడ్పిటిసి

2లో

## తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగో రోజు శనివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్క రిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీ పాలతో సర్వాంగ సుందరంగా అలంక రించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు

2లో

## ఓటర్లందరూ... ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి

**కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి : డా.జి. లక్ష్మీ శ**

విశాలాంధ్ర - పాకాల : మే నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా తెలిపారు. శనివారం పాకాల మండలం లోని పులివర్తి వారి పల్లి, కే వడ్డేపల్లి పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.గత సార్వత్రిక ఎన్నికలు నందు రీపోల్ జరిగిన పాకాల మండల పరిధిలోని పులివర్తి వారి పల్లి గ్రామాన్ని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ తనిఖీ చేసి రీ పోల్ కు కారణాలు తెలుసుకున్నారు. ఈ దఫా సార్వత్రిక ఎన్నికలు నందు ఎట్టి పరిస్థితుల్లో రీ పోల్, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల నిర్వహణకు ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లు, సెక్టోరల్ అధికారులు, పోలీస్ అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో విఘాతం కలిగించే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరిం చారు.అక్కడి ప్రజలతో మాట్లాడి మహిళలకు ఓటు పట్ల అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ నుండి అర్హులైన ప్రతి ఓటర్ కు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని సదుపాయాలు

ఎన్నికల ప్రశాంత నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా,రీ పోల్ కు తావు లేకుండా కేంద్ర బలగాలు,

2లో

## మతోన్మాద శక్తులను ఓడిద్దాం

(మొదటి పేజీ తరువాయి) వ్యతిరేకించారని గుర్తుచేశారు. అన్ని రకాల మతోన్మాదాలను పూర్తిగా తిరస్కరించిన భగత్ సింగ్ తాను పుట్టిన సిక్కు మతంలోని మతోన్మాద శక్తులను సైతం నిర్మోహమాటంగా వ్యతిరేకించారని, ఏ మతంలో నెలకొన్న మతోన్మాద ధోరణులైనా... ప్రజల ఐక్యతను నిర్వీర్యపరచి.. బ్రిటీష్ సామ్రాజ్యానికి సహకరించేవేనంటూ నిష్కర్షగా వాటన్నింటినీ వ్యతిరేకించిన ధీశాలి భగత్ అని వారు కొనియాడారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా... నేటి కాలంలో నైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే దేశద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్‌సింగ్ స్వాతంత్ర్యం అనంతరం కుల,మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడని వారు అన్నారు. మతోన్మాద ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్‌సింగ్‌కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి జిల్లా అధ్యక్షుడు, ఎం రామకృష్ణ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్‌నవీన్‌లు సంయుమాట్లాడుతూ పరాయి పాలకులను దేశం నుండి తరిమి కొట్టే మహోన్నత పోరాటంలో పాల్గొనడంతోపాటు, దేశ యువకులందరు సామాజిక, ఆర్థిక, మత విషయాలలో సైతం సమగ్ర శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించుకొని, గతకాలపు భావాలకు పాతరేసి మార్పువైపు ఉద్యమించాలని భగత్ సింగ్ పిలుపునిచ్చారన్నారు. ఆ విప్లవకర భావాలను తాను స్వయంగా ఆచరించి దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాడన్నారు. నేటి భారతంలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో మతోన్మాద శక్తులు విజృంభించి స్వైరవిహారం చేస్తున్న దృశ్యాన్ని మనం చూస్తున్నామని.. నాడు దేశ భవిష్యత్తు కోసం, ప్రజల ఐక్యత కోసం నిరంతరం తపించిన భగత్ మతోన్మాద శక్తుల కారణంగా దేశానికి కలిగే ప్రమాదం గురించి వివరిస్తూ చేసిన హెచ్చరిక, వాటివల్ల తీసుకున్న వైఖరి నేడు మనకు సరైన దారిని చూపిస్తున్నాయ న్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ టౌన్ కార్యదర్శి ఎన్.డి.రవి, ఏఐవైఎఫ్ నాగరాజు విక్రం నాయకులు మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎండి ప్రసాద్,సుబ్బారాయుడు, సర్దార్ శివ, శివ పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి) డిస్ట్రిబ్యూషన్ సివిడబ్ల్యు స్కీమ్స్ ను నింపాలని, అలాగే జూన్ 31 వరకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, బోర్ల ఫ్లషింగ్, రిపేర్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 15 వ ఆర్థిక కమిషన్ ద్వారా నిధులు విడుదల అయిన వాటిని వినియోగించాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నందు కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించాలని, సరాసరి వేతనం మెరుగ్గా అందేలా, ఎస్సి,ఎస్టీ హ్యాబిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికా బద్ధంగా అర్హులైన అందరూ కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, అమృత్ సరోవర్, హార్టికల్చర్ తదితర 14 రకాల పనులపై ప్రణాళికలు సిద్దంగా ఉన్నవాటిని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పథక సంచాలకులు, డ్వామా శ్రీనివాస రావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం

(మొదటి పేజీ తరువాయి) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి, ఎస్ఇ -2 శ్రీ జగదీశ్వర్ రెడ్డి. ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి అండగా ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి) బత్తిన ప్రమీల,చిట్టమూరు మాజీ జడ్పిటిసి దువ్వూరు భారతమ్మ,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొంచెం దయాకర్,వాకాడు టిడిపి ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి,రాష్ట్ర శాలివాహన సంఘ అధ్యక్షులు కోట శ్రీనివాసులు,తిరుమల శెట్టి కోటేశ్వరరావు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్లందరూ... ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్ర పోలీస్ బలగాలు, మైక్రో అబ్జర్వర్ ఏర్పాటు, వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ తదితర ఏర్పాట్లతో, పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పిఎస్ సంఖ్య వివరాలను, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ర్యాంపు, త్రాగు నీరు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తిరుపతి నిశాంత్ రెడ్డి, తహసిల్దార్ వాణిశ్రీ, బిఎల్ఓ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్ధనామందిరాల భాధ్యుల సమావేశం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని ప్రార్ధనా మందిరాల భాధ్యులు మరియు నిర్వాహకులతో తాహశీల్దారు శ్రీనివాసులు శనివారం మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో సమావేశం నిర్వహించారు. సార్వత్రికఎన్నికల సందర్భంగా తీసుకోవలసిన మరియు పాటించవలసిన నియమ నిబంధనలను వివరించారు. యంపిడివో బానుమూర్తి , విఆర్వోలు తదితరులుపాల్గొన్నారు.

## భగత్ సింగ్‌కు సిపిఐ ఘన నివాళి

విశాలాంధ్ర- చిత్తూరు: విప్లవ వీర యువ కిశోరం ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన విప్లవ వీర యువ కిశోరం సర్దార్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ టి యు కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అతి చిన్న వయసులోనే భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేస్తూ భారతదేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మహా మనిషి సర్దార్ భగత్ సింగ్ అని కొనియాడారు తన 12వ వయస్సు నుండి అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని ప్రజల పక్షాన నిలిచిన ఘనత భగత్ సింగ్ ఉందన్నారు. భగత్ సింగ్ యొక్క ఆశయాలను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు, నగర కార్యదర్శి గోపీనాథ్ ,ఏఐటీయూసీ నాయకులు దాసరి చంద్ర ,రమాదేవి, మహిళా సమైక్య నాయకులు జయలక్ష్మి, కుమారి, లత రెడ్డి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం జ్ఞానమ్మకండ్రిగకు చెందిన పలువురు వైసీపీ నేతలు శనివారం టీడీపీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీలో చేరిన వారిలోకుమార్ రెడ్డి, వంశీరెడ్డి, ఆర్ముగం రెడ్డి, మునికృష్ణారెడ్డి, మురళిరెడ్డి, మునిశేఖర్ రెడ్డి, మురళి,మునిసేతన్, వాసురెడ్డి, తిరుపాల్ రెడ్డి, లింగా రెడ్డి, విష్ణురెడ్డి, సదాశివారెడ్డి తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధన మేరకు దుకాణాలు నిర్వహించుకోవాలి

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగం గా సిఐ రాఘవరెడ్డి అర్బన్ ఎస్ఐ రఫీ ఎంబిటీ రోడ్డు నందు పర్యటిం చడం జరిగింది ఫ్లాట్ ఫారం పై ఉన్న దుకాణాలను తొలగించాలని దుకాన్దారులకు సూచించడం జరిగింది ఫ్లాట్ ఫారం పైన పట్టణ ప్రజలు రాకపోకలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన ఎడల అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## క్షయ నిర్మూలన పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా :""అవును క్షయ వ్యాధిని అంతం చేయవచ్చును"" అనే నినాదంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి గారి అధ్యక్షతన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగినది డాక్టర్ గారు మాట్లాడుతూ టీబీ జబ్బు మైకో బ్యాక్టీరియం ట్యూబర్కులై అనే బ్యాక్టీరియా వలన వచ్చునని కలుషిత గాలి, తుంపర్ల వలన ఇతరులకు వ్యాప్తి చెందును శరీరంలో ఏ భాగానికైనా టీబీ రావచ్చును అని తెలిపారు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ,పోషకాహార లోపం ఉన్నవారికి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, వృద్ధులకు, పొగ త్రాగు వారికి ,సామాజిక బలహీనత ఉన్నవారికి క్షయ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నది టీబీ జబ్బు ఉన్న వ్యక్తి సంవత్సర కాలంలో 15 మందికి వ్యాపింప చేసే అవకాశం ఉన్నది కావున టిబి రోగి దగ్గినప్పుడు రుమాలు నోటికి అడ్డు పెట్టుకోవాలి. ఎవరికైనా రెండు వారముల పైన దగ్గు ఉండి తెమడ లో రక్తం పడుతూ ,బరువు తగ్గడం, జ్వరం రావడం మొదలగు లక్షణములు ఉన్నచో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గళ్ల పరీక్ష చేసుకొని ఎక్సరే తీసుకోవాలి అన్ని పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితం అని తెలిపారు. సావిత్రి హెల్త్ మాట్లాడుతూ టీబీ జబ్బు రాకుండా ఉండుటకు పోషకాహారం తినాలని పుట్టిన ప్రతి పిల్లలకు తప్పక బీసీజీ టీకా వేయించాలని రోగి ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయరాదు మందులు క్రమం తప్పక డాక్టర్ గారు సూచన మేరకు పూర్తి కాలం మందులు వాడినచో జబ్బు నయమగును టి బి వ్యాధిగ్రస్తులకు మందులు ఉచితంగా లభించును మందులు వాడనిచో ప్రాణాపాయం కలుగును టిబి అంతం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు పెద్దలకు నిర్మించిన వారిక జబ్బు రాకుండా టీకాల కార్యక్రమం రాబోవుచున్నది అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని కలగుంట బ్రిడ్జి సమీపంలో అక్రమంగా తరలి వెళ్తున్న రేషన్ బియ్యాన్ని శనివారం తిరుపతి విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. దొరవారి సత్రం, సూళ్లూరుపేట,తడ చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని అక్రమంగా మరొక ప్రాంతాలకు తరలిస్తుండగా సమాచారం అందుకున్న సూళ్లూరుపేట సివిల్ సప్లై డిటి ఓబయ్య, తిరుపతి విజిలెన్స్ అధికారి రామకృష్ణ నిఘా ఉంచి పట్టుకున్నారు. బొలెరో వాహనంలో సుమారు నాలుగువేల కేజీలపైగా రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. అనంతరం అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న డ్రైవర్ సదా హుస్సేన్, రేషన్ బియ్యం వ్యాపారి ప్రవీణ్ రెడ్డి పై కేసు నమోదు చేసి దొరవారిసత్రం ఎస్ఐ తిరుమలరావుకు అందజేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని సూళ్లూరుపేట పిడిఎస్ కేంద్రానికి తరలించారు.

## చల్లా రామచంద్రారెడ్డి జోలికొస్తే చూస్తూ ఊరుకోం

విశాలాంధ్ర పుంగనూరు: నియోజకవర్గ టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి జోలికి బోడె రామచంద్ర యాదవ్ వస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష మీడియా సమావేశంలో హెచ్చరించారు మా నాయకుని పై మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో మా నాయకులు లాలూచీపడడమా ఇది ఎంతవరకు సమంజసం నువ్వులు పాలు అయ్యే విధంగా బీసీపై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు నియోజకవర్గంలో నీ ద్వారా ఏ ఒక్క పదిమందికైనా ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోయావా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల నాయకుల కార్యకర్తలపై దాడులు చేయడం గాని అక్రమ కేసులు పెట్టడం గాని చేసినప్పుడు ఒక రోజైనా మీరు ఖండించిన పాపాన పోయారా అలాంటి మీరు మా పార్టీ పైన మా నాయకులు పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు ఇకమీదటైనా పద్ధతిగా ఉంటే బాగుంటుందని నేను మా పార్టీ నాయకులు కార్యకర్తలు దేహ శుద్ధి చేయడం జరుగుతుందన్నారు నీకంటూ పార్టీ పెట్టుకోవడం జరిగిందని ఆ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తే బాగుంటుందని వాడే రామచంద్ర యాదవ్ కు ఆయన హితవు పలికారు.

## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

– టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

**విశాలాంధ్ర- తిరుపతి :** స్థానిక 13,14 డివిజన్ల పరిధిలో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి శనివారం ఉదయం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి ని చేసుకోవాలని.తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ కి ఓట్లు వేసి, భారీ మెజారిటీతోగెలిపించాలని కోరారు. భూమన కరుణాకర రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది.భూమన కరుణాకర రెడ్డికి మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి, అడుగడుగునా దిష్టి తీస్తూ, పూలు జల్లుతూ స్వాగతించారు.వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ కౌన్సిలర్ అమ్ములమ్మతెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ అములమ్మ ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. అమ్ములమ్మకు భూమన కరుణాకర రెడ్డి ఖండువా కప్పి, పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. భూమన అభినయ్ కి ఓట్లు వేసి గెలిపించు కుంటామని అమ్ములమ్మ ప్రకటించారు.వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకుడు జోరేపల్లి కాటయ్యతెలుగుదేశం పార్టీ నాయకుడు జోరేపల్లి కాటయ్య ఆ పార్టీకి గుడ్ బై కొట్టి, వైఎస్సార్ సీపీలో చేరారు. కాటయ్యకి భూమన కరుణాకర రెడ్డి వైఎస్సార్ సీపీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎవైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తిరుపతి అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నారని, అభివృద్ధిని చూసి భూమన అభినయ్ కి మద్ధతు పలికేందుకే వైఎస్సార్ సీపీలో చేరినట్టు మీడియా ప్రతినిధులకు కాటయ్య తెలిపారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదు

**విశాలాంధ్ర - పుంగనూరు:** బి సి వై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ శుక్రవారం రోజున టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది దీనిని ఖండిస్తూ రాజంపేట టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ నాయుడు శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వైయస్సార్ పార్టీ పుంగనూరు నియోజవర్గ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో లాలూచీపడి నియోజవర్గ టిడిపి అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డి నియమించారని అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన బోడె రామచంద్ర యాదవ్ 16 వేల ఓట్లు తెచ్చుకోవడం జరిగిందన్నారు ఆయన నమ్మి ఓట్లు వేసిన గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన పాపాన పోలేదన్నారు తన సామాజిక వర్గానికి గాని తను నమ్మిన వారికి గాని ఏ ఒక్క సహాయం అందించని బోడె రామచంద్ర యాదవ్ టిడిపి పార్టీ పైన విమర్శలు చేయడం తగునా అని హెచ్చరిస్తున్నామన్నారు మొదట నీ పార్టీ రాష్ట్రంలో బతకడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని హితవు పలుకుతున్నామన్నారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

## భగత్ సింగ్ జీవితం నేటి యువతకి ఆదర్శంకావలి

– దేశంలోని యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**విశాలాంధ్ర- తిరుపతి :** స్థానిక రేణిగుంట మండలం తారక రామా నగర్ లో భగత్సింగ్.రాజ్ గురు. సుఖ్దేవ్.93 వర్ధంతి సందర్బంగా అయన చిత్రపటానికి సిపిఐ ఏఐటియుసి ఏఐవైఫ్ అద్వర్యం లో ఘననివాళులు అర్పించటం జరిగింది.ఈ సందర్భం గా ఏఐటియుసి శ్రీ కాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి వైఎస్ మణి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ వారి చేతులో నుంచి భారత దేశాన్ని విముక్తి చేయడానికి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తమ ప్రాణాలను అర్పించారాని, భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తి, ఆలోచన లు, ఆదర్శలు నేటి యువతకి ఆదర్శం కావాలని నాడు దేశ స్వాతంత్రము కోసము ఉద్యమిస్తే నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయం లో యువతకి ఇచ్చిన హామీలను మరచి యువతకి పూర్తిగా అన్యాయం చేస్తున్నారని అన్నారు.మోడీ దేశం లో ఎడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసిందని, రాష్ట్రములో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి .అధికారం లోకి రాగానే రాష్ట్రములో ఖాళీగా వున్నా ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పి మాట తప్పరాని అన్నారు, ఒక వైపు ఉద్యోగులకు జీతాలు సక్రమంగా ఇవ్వకుండా, కార్మికుల సమస్యలు పరిస్కారం చేయకుండా అనేక ఇబందులు కు గురిచేస్తున్నారన్నారు, భగత్ సింగ్ . రాజ్గురు. సుకుదేవ్.93 వర్ధంతి సందర్బంగా భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తిని కార్మికుల్లో నింపి పోరాటాలు సంసిద్దం కావాలని పిలుపునిచ్చారు.ఇందులో పాల్గొన్న నాయకులుబి .మోహన్ రెడ్డి వి. కార్తీక్. డి.రజాక్. భాను .హరి. మున్ని. మౌలాలి. హరి.వాణి . ఉమామహేశ్వరి. వసంత. చంద్ర. అనిత. వనజమ్మ. అంజి. నాగూర్ భాష. జానకి. హరి ఆచారి. భువనేశ్వరి. లావణ్య . గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ జీవితం నేటి యువతకి ఆదర్శంకావాలి

– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి

**విశాలాంధ్ర- తిరుపతి :** భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారి కంగా నిర్వహించాలిస్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని శనివారం నాడు స్థానిక ఎస్ వి యూనివర్సిటీ ప్రకాశ భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి చలపతి మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకు న్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు, మతా లకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యు వత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్య మంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభు త్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యా ర్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ,సాయికుమార్ ఏఐఎస్ఎఫ్ నాయకులు చిన్న, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ ప్రవీణ్ కుమార్ ,యూనివర్సిటీ సెక్రటరీ సుందర్, జిల్లా ఆఫీస్ బేరర్ ఓం రాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర నాయక్ , శివాని, గ్రేస్,ప్రసాద్, యువ, రంజిత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారాన్ని ముమ్మరం చేసిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

**విశాలాంధ్ర- తిరుపతి :** ఓటర్లతో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మమేకం జీవకొనలో వాకర్స్ కలిసి నడిచిన ఆరణి శ్రీని వాసు లు ఒకటవ వార్డులోని కరకంవాడి భూపాల్ హౌస్ ఏరి యాలో స్థానికులతో కలిసి టీ తాగిన ఆరణి శ్రీని వాసులు , జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసు పులేటి హరిప్రసాద్‌లక్ష్మీపురం సర్కిల్ లోని ఓ కేఫ్‌లో టిఫిన్ చేసిన ఆరణి శ్రీనివా సులువివిధ డివి జన్లలో ప్రజలు, జనసేన నేతలతో కలిసి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయిన తనను గెలి పించాలని కోరిన ఆరణి శ్రీనివాసులు ఎస్పీ కృష్ణ కాంత్‌పాటిల్‌ను జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగాకలిశారు.

## సుధాకర్ మృతికి కారణమైన వారిని అరెస్ట్‌చేయాలి

చిత్తూరు వన్ టౌన్ ఎదుట నిరసన

**విశాలాంధ్ర - చిత్తూరు:** గంగాధర నెల్లూరు మండలం పాచిగుంటలో దళితులైన సుధాకర్ మరణానికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరు వన్ టౌన్ ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు ఎస్టేట్లోని గ్రానైట్ ఫ్యాక్టరీలో పని ఉందని సుధాకర్‌ను యజమాని తీసుకెళ్లారని, అయితే శుక్రవారం రాత్రి సుధాకర్ మృతదేహాన్ని అతని స్నేహితులు ఆటోలో ఇంటికి తీసుకొచ్చి వదిలి వెళ్లారని. ఎందువల్ల మరణించాడని కుటుంబ సభ్యు లు అడగగా. ఏమి సమాధానం ఇవ్వకుండా వెళ్ళిపోయి నట్టు చెప్పా రు. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన సుధాకర్ స్నేహితుల సైతం పరార్ లో ఉన్నట్లు ఆరోపించారు. సుధాకర్ మృతి పై వాస్తవాలను వెలిగదీసి నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో మృతదేహం ఉందని, సుధాకర్ మృతి పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని కుటుంబ సభ్యుల ఆరోపించారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట :** భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని సూళ్లూరుపేట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో అఖిలభారత విద్యార్థి సమైఖ్య, అఖిల భారత యువజన సమైఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నేడు మార్చి-23 అమరవీరుల దినోత్సవం సందర్భంగా యావత్ భారతదేశం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ స్వాతంత్ర్య సమయోధు లను స్మరించుకుంటూ వారి వర్ధంతిని ఇదే రోజున జరుపుకుంటారు. ఎందుకంటే మార్చి 23న 1931లో ఈ ముగ్గురిని బ్రిటీష్ ప్రభుత్వం లాహోర్ లోని సెంట్రల్ జైల్లో అత్యంత కిరాత కంగా ఉరితీసి చంపేశారు. అత్యంత యుక్త వయస్సులో దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టారు. ఈ త్యాగాలకు ప్రతీకగా 116 సంవత్సరాలు అయినప్పటికీ మనం వారిని ఆదర్శంగా తీసుకుంటున్నామని అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీ మోదుగుల వినోద్ మాట్లాడుతూ 1928లో సైమన్ గో బ్యాక్ అనే నినాదం చేయడంతో లాలా లజప్ తిరాయను అత్యంత కిరాతకంగా గాయపరిచి చంపేశారు . ఈ చర్యతో బ్రిటిష్ వారిపై ప్రతీకారం తీర్చుకునేందుకు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఓ పోలీసును చంపాలని నిర్ణయించుకుంటారు. ఇందులో భాగంగా 1929లో ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెం బ్లీపై ఈ ముగ్గురు బాంబులు వేయడంతో పాటుగా ఓ కానిస్టేబుల్‌ను కాల్చి చంపేశారు, దీంతో ఈ ముగ్గురిపై బ్రిటీష్ ప్రభుత్వం హత్య కేసులు పెట్టి అరెస్ట్ చేయించారు. అంతటితో ఆగకుండా మార్చి 23 1931న ముగ్గురిని ఓకేసారి చంపేశారు. ఇంక్విలబ్ జిందాబాద్ అంటూ ఉరికంబాల్ని ముద్దాడారు. అప్పట్లో ఈ సంఘటన దేశవ్యా ప్తంగా సంచలనం సృష్టించింది. అయితే స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి ఆ ముగ్గురిని స్మరించుకుంటూ మార్చి 23న అమరవీరుల దినోత్సవంగా (షహీద్ దివస్) జరుపుకుంటున్నాము. ఆయన అతి చిన్న వయసులోనే ఉరిశిక్ష పడిన స్వాతంత్ర్య యోధులలో ఆయన ఒకరు. భగత్‌సింగ్ ఎంతో మందిని ఉద్యమంలో పాల్గొనేలా చేశారు. ప్రస్తుత యువత కూడా భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాల్లో పాల్గొనేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమైఖ్య సూళ్లూరుపేట కార్యదర్శి తెరే సూర్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సిహెచ్ బాలు, సిపిఐ నాయకులు కాసిం భాయ్ మరియు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాలో అంతరాయం

### ఖాళీ బిందెలతో టీడీపీ మహిళల నిరసన

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరులో వారం రోజులుగా మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రజలు తాగునీటి కోసం నానా తంటాలు పడుతున్నారు. దీంతో టీడీపీ మహిళా నాయకులు శనివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి మాట్లాడుతూ వారం రోజులుగా నీరందించక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అసలే ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే గుక్కెడు మంచినీళ్లు కూడా అందించలేని స్థితిలో అధికారులున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నుండి మంచినీరు సరఫరా చేయనిపక్షంలో మున్సిపల్, సబ్ కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం అధికారుల నిర్లక్ష్యానికి నిలసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి, గుండాల భారతి, శ్రీదేవి, నూర్జహాన్, పట్టణ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ నేటి యువతకీ స్ఫూర్తిదాయకం

**విశాలాంధ్ర -వరదయ్యపాలెం:** వరదయ్యపాలెం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్వాతంత్ర్య పోరాట యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి ఉరి ఖంబాన్ని ముద్దాడి ఉయ్యాలలా స్వీకరించి 23 ఏళ్లకే స్వాతంత్ర్యం కోసం పోరాడి మరణించిన స్వాతంత్ర్య పోరాటయో ధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వారి ఆశయాలు అందరికి ఆదర్శం. ఈ సంద ర్భంగా ఏఐవైఎఫ్ నాయకుడు తరుణ్ కుమార్ మాట్లాడుతూ యువతలో త్యాగనిరతిని, స్వాతంత్ర కాంక్షను రగిలించి దేశం కోసం మృత్యువును ముద్దాడిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ యువతకీ స్ఫూర్తిదా యకం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కే తరుణ్ కుమార్, టి.నాగార్జున్, సి.మురళి, మరియు ఏ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి

### : సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల పిలుపు

**విశాలాంధ్ర - గూడూరు :** విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం గూడూరు సీపీఐ కార్యాలయంలో శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతిని నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహెూన్నతుడు భగత్ సింగ్ అన్నారు. యువత భగత్ సింగ్ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పనిచేసి దేశ సమగ్రతను, సౌభ్రాతృత్వాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, రైతు సంఘం జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎంబేటి చంద్రయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె. నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో శ్రీ సిటీ ఉద్యోగి మృతి

**విశాలాంధ్ర - తడ :** మండల పరిధిలోని తడ సమీపం లో జాతీయ రహదారిపై శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద ఈనెల 16వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీ సిటీ ఉద్యోగి చెన్నైలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది ఎస్ఐ నరసింహారావు సమాచారం మేరకు హర్యానా రాష్ట్రానికి చెందిన మంగేరాం 53 శ్రీ సిటీ పారిశ్రామిక వాడలోని బాల్ కంపెనీలో గత రెండు సంవత్సరాలుగా బ్రాంచ్ మేనేజర్ గా పని చేస్తూ తడ లో నివాసం ఉంటున్నాడని ఈనెల 16వ తేదీన శ్రీ సిటీ కూడలి వద్ద రోడ్డును దాటుతుండగా సూళ్లూరుపేట నుండి చెన్నై కి మోటార్ సైక్లిస్ట్ అతివేగంగా రోడ్డు దాటుతున్న మంగీరాం ను ఢీకొట్టడంతో తలకు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని దీంతో స్థానికులు గాయపడ్డ మంగీరాం ను శ్రీ సిటీ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం చెన్నై హాస్పిటల్ కి తరలించారని చెన్నై జిజిహెచ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు అతని కుమారుడు అజయ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేయడంతో కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

### 27న పలమనేరులో టీడీపీ ఆధ్వర్యంలో

## ప్రతిష్టాత్మకంగా ప్రజాగళం

### – మాజీ మంత్రి అమర్

**విశాలాంధ్ర - పలమనేరు :** ఈనెల 27న పలమనేరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ప్రజాగళం యాత్ర జరగనుందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గం ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రంలోనే మొట్టమొదటగా ప్రజాగళం కార్యక్రమం పలమనేరు నియోజకవర్గంలో జరగనుందన్నారు. ఈ కార్యక్రమం పలమనేరు నియోజకవర్గ ప్రజలకు ఓ సువర్ణ అవకాశంగా ఆయన అభివర్ణించారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజా గళం కార్యక్రమంలో నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో స్థానిక గ్రామ, వార్డు సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలు స్వయంగా ప్రజలే ఖితపూర్వకంగా చంద్రబాబు సమక్షంలో తెలియజేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. టిడిపి అధికారం చేపట్టాక ఆ సమస్యలను వంద రోజులలో పూర్తి చేయాలన్నదే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని కాబట్టి ఈ సదవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా భవిష్యత్తులో చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమనే నమ్మకంతో చాలామంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతుండడం శుభ పరిణామమని రానున్న ఎన్నికలలో ఉమ్మడి పార్టీ నేతల గెలుపు రాష్ట్ర భవిష్యత్ కోసం అవసరమని ఆయన పేర్కొన్నారు. పలువురు పార్టీలో చేరికలు. పెద్దపంజాణి మండలం పెద్ద వెలగటూరు పంచాయతీ సంపల్లికి చెందిన పలువురు వైకాపా యువత అమరనాథ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన సద్దాం హుస్సేన్, కేశవరెడ్డి, అనిల్ కుమార్, జగదీష్, మంజునాథ్ తదితరులు పార్టీలో చేరగా వారికి ఆయన కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆర్.వి.బాలాజీ,రామచంద్ర నాయుడు, బ్రహ్మయ్య, పలమనేరు పట్టణ, రూరల్, బైరెడ్డి పల్లి, పెద్దపంజాణి, వి. కోట మండలాల పార్టీ అధ్యక్షులు ఆర్ బి సి కుట్టి, నాగరాజు రెడ్డి, కిషోర్ గౌడ్, ఆనంద్, రంగనాథ్ మరియు జనసేన నాయకులు దిలీప్,హరీష్, చైతన్య, చందు, శివ, నాగరాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లలో యధేచ్చగా తమిళ రేషన్ బియ్యం రవాణా

**విశాలాంధ్ర - తడ :** తమిళనాడు నుండి ఆంధ్ర వైపు వచ్చే ప్రతి మెమో రైలులో తమిళనాడు రేషన్ బియ్యం ప్రతినిత్యం అక్రమ రవాణా జరుగుతుంది తమిళనాడులో ఉచిత రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు కొనుక్కొని రైళ్ల ద్వారా ఆంధ్రకు రవాణా జరుగుచున్నా అటు రైల్వే అధికారులు గాని ఇటు స్థానిక అధికారులు పట్టించుకునే నాథుడే కరువయ్యారు తడ మరియు అక్కంపేట ప్రాంతాల్లో రేషన్ బియ్యం సేకరించే అక్రమ స్టాక్ పాయి ంట్లు ఉన్నా కూడా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అధికారులకు నెల మాముల్లు చేతికి అందడంతోనే తడ లో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగు తున్నాయి అని స్థానికులు వాపోతున్నారు .తమిళ నాడు రేషన్ బియ్యానికి ఆంధ్ర పరిసర ప్రాంతాల్లో మంచి డిమాండు వుంది టిఫిన్ సెంటర్లు, హెూటల్, క్యాం టీన్ లలో ఇడ్లీ దోసె తయారుకు ఈ తమిళ రేషన్ బియ్యాన్ని అధికంగా వాడు తుండ డంతో తమిళ రేషన్ బియ్యానికి మంచి డిమాండు వుంది. అది కాకుండా ఇక్కడ సేకరించిన రేషన్ బియ్యాన్ని అక్రమ వ్యాపారం చేసే బడా వ్యాపారస్తులు ఈ రేషన్ బియ్యాన్ని లారీల్లో రైస్ మిల్లులకు తరలించి పాలిష్ చేసి బయట రాష్ట్రాలకు మంచి రేట్లకు అమ్మి అధిక లాభాన్ని ఆర్జిస్తున్నారు పేదల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు స్థాయి లోఉన్న పేదప్రజల కోసం ఈ రేషన్ బియ్యాన్ని అందజేస్తున్నారు కానీ ఈ అక్రమ వ్యాపారం చేసే బడా బాబులు తమ జేబులు నింపుకునెందుకు తమకు అనుకూల మైన ప్రదేశాల్లో అక్రం రేషన్ బియ్యం స్టాక్ పాయింట్లు యేర్పాటు చేయించి దళారుల ద్వారా రేషన్ బియ్యాన్ని సేకరించి వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు గా తమ అక్రం వ్యాపారాన్ని కొన సాగిస్తున్నారు అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మామూళ్ల మత్తులో చూసి చూడ నట్లు వ్యవహ రిస్తున్నారని స్థానిక ప్రజలు గుస గుస లాడుతున్నారు రైళ్ల లో బియ్యాన్ని సేకరించి అక్రమరవాణా చేసే వారు మాత్రం మా పొట్ట కూటి కోసం బియ్యాన్ని తీసుకున్నామని తెలిపారు.

## తిరుపతి జిల్లా రెజ్లింగ్ క్రీడాకారులకి రాష్ట్రస్థాయి పోటీలలో 15 పథకాలు

**విశాలాంధ్ర- నాయుడుపేట :** నాయుడుపేటలోని జెడ్పీ హైస్కూల్ నందు తిరుపతి జిల్లా ఒలంపిక్ రిజిస్ట్రేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ కార్యదర్శి శ్రీధర్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 20 21 తేదీలలో చిత్తూరు నందు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో దాదా పు 15 పథకాలు తిరుపతి జిల్లాకే రావడం తిరుపతి జిల్లా కి గర్వకారణమని అన్నారు. నిరం తరం శ్రమించే శిక్షకుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులందరూ ప్రతిరోజు చక్కగా తర్ఫీదు పొందుతున్నారని అందుకే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో ఇన్ని పథకాలు తిరుపతి జిల్లాకి వచ్చాయని అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని అన్ని క్రీడలలో ఉన్న క్రీడాకారులు ప్రతిరోజు శిక్షకుల ఆధ్వర్యంలో శిక్షణ పొందాలని అప్పుడే రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి క్రీడలలో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సురేష్, సహ కార్యదర్శి రవి మరియు రవి రెడ్డి పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగం

**విశాలాంధ్ర - చంద్రగిరి:** శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా ఏప్రిల్ 4న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారని ఆలయ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 3న అష్టోత్తర శతకళశాభిషేకం, ఏప్రిల్ 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను కట్టుదిట్టంగా అమలు చేయండి

### - జిల్లా ఎన్నికల అధికారి

**విశాలాంధ్ర -చిత్తూరు:** ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం జరిగిందని తప్పనిసరిగా మోడల్ కోడ్ అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి శనివారం ఎంపీడీవోలు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలు సమయంలో ప్రవేట్ ఆస్తులలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న ప్రచార సామాగ్రికి అనుమతి ఉంటుందని, అయితే శాశ్వతంగా ఏర్పాటు చేసుకున్న ప్రచార సామాగ్రికి అనుమతి వుండదని కోడ్ అమలు చేయాలనీ అన్నారు. మోడల్ కోడ్ అమలులో ఎన్నికల కమిషన్ ఆదే శాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అయితే ప్రభుత్వ స్థలా లలో ప్రభుత్వ ఆస్తులకు సంబం ధించిన ప్రదేశా లలో పెట్టడానికి వీలులేదని ఈ విష యంలో మోడల్ కోడ్ అమలు చేయాలని అన్నారు.

## పదవ తరగతి మూల్యాంకన సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-తిరుపతి : స్పాట్ వ్యాలువేషన్ సమస్యలను పరిష్కరించాలని తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ కి ప్రాతినిధ్యం చేసిన తిరుపతి జిల్లా శాఖప్రధాన,ఆర్థిక కార్యద ర్శులు జగన్నాథం,కటారి మోహన్ రెడ్డి,తిరుపతి జిల్లా..జిల్లా విద్యాశాఖాధికారి కార్యాల యం,తిరుపతి నందు ఎస్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జిల్లా శాఖ పదవతర గతి మూల్యాంకన నందు వివిధ సమస్యలైన1) 'క్రానిక్ మరియు డయాలసిస్' తో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను, 2) ఉదయం నుండి సాయం కాలం వరకు కూర్చోవడానికి వీలుకానీ 'వెన్ను నొప్పి' తో బాధపడుతున్న ఉపాధ్యా యుల ను.3) చంటి బిడ్డల తల్లులను,ఓపెన్ హార్ట్ సర్జరీ మరియు గుండె వ్యాధులతో బాధపడు తున్న ఉపాధ్యాయులను4) న్యూరో సర్జరీ తో బాధపడుతున్న ఉపాధ్యాయులను,5) పదవీ విరమణకు దగ్గర్లో ఉన్న (60 సంవత్సరములు నిండిన) ఉపాధ్యాయులను..6) జిల్లా కేంద్రానికి ( స్పాట్ సెంటర్ కు ) దూరంగా పనిచేయుచున్న, నివాసం ఉంటున్న మహిళా ఉపాధ్యాయునీయులను..7) ప్రమోషన్ పొంది మూడు సంవ త్సరాలు పూర్తికాని స్కూల్ అసిస్టెంట్లకు 'స్పాట్ వాల్యూషన్' విధులు నుండి మినహాయింపు కల్పించాలని..8) మూల్యాంకన కేంద్రాలలో కనీస వసతులైన బల్లలు, కుర్చీలు, ఎండ తీవ్రతను దృష్ట్యా కూలర్స్, ఫ్యాన్స్, కూల్ వాటర్స్ ,మహిళల కు, పురుషుల కు వేరు వేరు వాష్ రూమ్స్ లు తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని..అదే విధంగా గత సంవత్సరం పదవ తరగతి మూ ల్యాంకన విధులలో పనిచేసిన కొంతమంది ఉపాధ్యాయులకు ఇంతవరకు రెమ్యూనిే ంషన్ అమౌంట్ లక్షలలో రావావలసి ఉంది... కావున దీనిపై తమరు తగిన చర్యలు తీసుకొని వెంటనే వారి మూల్యాంకన అమౌంట్ ను వారి వ్యక్తిగత ఖాతాలో జమ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని.. జిల్లా విద్యాశాఖా ధికారికి ప్రాతిని ధ్యం చేశారు. ఈ సందర్భంగా డిఈవో శేఖర్ మాట్లాడుతూ అన్ని సమస్య లను పరిష్కారి స్తామని సానుకూలంగా స్పందిం చారు.ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర ఉపాధ్యా య వాణి సంపాదకులు గాజుల నాగేశ్వర రావు గారు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ధనంజయ నాయుడు,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరి మిడి , తిరుపతి డివిజన్ కన్వీనర్ వాసు,రాష్ట్ర కౌన్సిలర్ రామాంజనేయులు, చంద్రగిరి డివిజన్ కన్వీనర్ .వెంకటరమణ, మహిళా కన్వీనర్లు రేణుకా దేవి.దాక్షాయణి తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌లో అధికారులకు కనిపించని రంగుల రాజకీయం

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం లోని శ్రీరంగం పల్లి పంచాయతి శ్రీరంగం పల్లి హై స్కూల్ వెనుక భాగంలో ఉన్న తాగునీటి ట్యాంక్ అధికారులు నిర్లక్ష్యం తో అధికార పార్టీ రంగులువేసిన తాగునీటి ట్యాంక్ కు రంగువేయలేక నీరుగారుస్తున్న అధికారులు. ఎన్నికల కోడ్ తూతూ మంతరంగా పాటిస్తున్న అధికారులపై వేటు వేయకపోవడం ప్రతిపక్ష నాయకులలో అసంతృప్తి. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిని సస్పెన్షన్ చేయటం ఒక్కటే పరిష్కారం కాదని వారిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు కోరుకుంటున్నారు. కేవలం సస్పెన్షన్ చేయడం వలన వారు తిరిగి యదేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన కార్య కలాపాలలో పాల్గోటున్నారని ప్రతిపక్ష నాయకులు అధికారులకు మొర పెట్టుకొంటున్నా పట్టిం కోని అధికారులు. . ఇకనైనా ఎన్నికల సంఘ అధికారులు స్పందించి ఎలక్షన్ కోడ్ ఉల్లగించిన వారిపై చర్యలు తీసుకొని ఎలక్షన్ కోడ్ అమలు పరచవల్సిందిగా కోరుకుంటున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు.

## రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న కారుణ్య బాధితులు

విశాలాంధ్ర - రేణిగుంట : రైల్వే జీఎం అరుణ్ కుమార్ కు వినతిపత్రం అందజేస్తున్న కారుణ్య నియామక బాధితులు. కారుణ్య నియామకం ద్వారా తమ కుమారుడికి రైల్వే ఉద్యోగం ఇచ్చి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రైల్వే ఉద్యోగస్తుడు లేట్ తడుకు రాజమణి భార్య తడుకు సుబ్బమ్మ ఆమె కుమారుడు పురుషోత్తం రైల్వే జీఎం అరుణ్ కుమార్ వినతిపత్రం అందజేసే ప్రాధేయపడ్డారు. తిరుపతి రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ రేణిగుంట రైల్వే స్టేషన్ చేరుకున్నారు. రైల్వే జీఎం ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న తడుకు సుబ్బమ్మ వినతిపత్రం అందజేశారు. తన భర్త రాజమణి రైల్వే ట్రాక్మెన్ గా విధులు నిర్వహిస్తూ మృతి చెందాడని జీఎంకు వివరించారు. దళిత కుటుంబానికి చెందిన వారమని పేర్కొన్నారు. భర్త మరణానంతరం తమ కుటుంబం పీకల్లోతు ఆర్థిక ఇబందుల్లో కూరుకుపోయిందని కన్నీరు మునీరుగా విలపించారు. బాడుగ ఇంట్లో జీవనం సాగిస్తున్నామని తమ కుమారుడు కూలి పనికి వెళ్తే గాని తమ కుటుంబం జరగదని తెలిపారు. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం రావలసి ఉండగా గత డిఆర్ఎం తిరస్కరించారని రైల్వే జిఎంకు వివరించారు. తమకు సొంత ఇల్లు గాని సొంత స్థలాలు గాని పొలాలు గానీ ఏమీ లేవని తమ కుమారుడు కూలి పనికి పోతే మాకు పూట గడుస్తుందని రైల్వే జీఎం వద్ద గగ్గోలు పెట్టారు సానుకూలంగా విన్న రైల్వే జీఎం అరుణ్ కుమార్ కచ్చితంగా న్యాయం చేస్తానని వినతి పత్రాన్ని సెక్రటరీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్, రైల్వే పెన్షర్స్ అసోసియేషన్ బ్రాంచ్ చైర్మన్ అసన్ సాహెబ్ బ్రాంచ్ సెక్రటరీ జయంత్ కుమార్ సహాయ కార్యదర్శి రవీంద్రబాబు శేషాద్రి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలోని వైద్య సదుపాయాలపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర- సత్యవేడు:శ్రీసిటీలోని ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల పట్ల అవగాహనా సదస్సు శుక్రవారం స్థానిక క్రీక్ సైడ్ అపార్ట్మెంట్స్ ఆవరణ లో జరిగింది.శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో శ్రీసిటీలోని రామచంద్ర, మెడికవర్, కేర్ డెంటల్, శంకర్ నేత్రాలయ, తులసి ఆయుర్వేదిక్ ఆసుపత్రుల డాక్టర్లు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా తమ ఆసుపత్రుల్లో అందుబాటులో వున్న వైద్య సదుపా యాల గురించి డాక్టర్లు వివరించారు.తమ వైద్యశాలలో గత ఏడేం డ్లుగా అధునాతన దంత చికిత్సలు అందిస్తున్నామని కేర్ డెంటల్ డాక్టర్ మెటిల్డా పేర్కొన్నారు. డెంటల్ ఎక్స్ రే వసతితో పాటు నగరా లకు ధీటుగా అన్ని రకాల చికిత్సలు తాము చేస్తున్నామని చెప్పారు. రామచంద్ర డాక్టర్ సులోచన మాట్లాడుతూ,తమ హాస్పిటల్ లో 24/7 వైద్య సేవలతో పాటు అంబులెన్సు సదుపాయం,వారంలో రెండు రోజులు స్పెషాలిటీ క్లినిక్స్‌నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే తమ వైద్యశాలల ప్రత్యేకతలగురించి డాక్టర్ ధీరజ్ రెడ్డి (మెడికవర్), డాక్టర్ మెహక్లీన్ కౌర్ గిల్ (శంకర్ నేత్రాలయ), డాక్టర్ సాయి ప్రియ (తులసి ఆయుర్వేదిక్) వివరించారు.శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీసిటీ చేపడుతున్న వివిధ ఆరోగ్య సంరక్షణ చర్యలను వివరించారు. సంస్థ ఆవిర్భావం నుంచి ఈ ప్రాంతంలో వైద్య సేవల అభివృద్ధికి శ్రీసిటీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. ఆసుపత్రుల సేవలను పరిశ్రమల ఉద్యోగులు ఈ ప్రాంత ప్రజలు సక్ర మంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా ఆర్థికంగా కూడా ఆ సంస్థలు బలోపేతమై, మరింత మెరుగైన సేవలు అందిం చడానికి మొగ్గుచూపుతాయని తెలిపారు.వైద్యసేవల పట్ల అవగా హన తో పాటు, ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించడం ఈ సదస్సు ఉద్దేశ్యం అన్నారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్లతో పరస్పర చర్చా కార్యక్రమంలో పాల్గొన్న అపార్ట్మెంట్ నివాసితులు ప్రస్తుతం అందు తున్న, ఇంకా ఆశిస్తున్న వైద్య సేవల పట్ల తమ అభిప్రాయాలను పంచు కున్నారు. తమ శ్రేయస్సు దృష్ట్యా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ మేనేజర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ ద్వారా శస్త్రచికిత్స

### - మణిపాల్ ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ దినేష్

విశాలాంధ్ర -చిత్తూరు : రోబోటిక్ పద్ధతిలో మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స ద్వారా చేస్తామని బెంగళూరు మణిపాల్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు దినేష్ మన్ని తెలిపారు. చిత్తూరు ప్రెస్ క్లబ్లో లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలానికి చెందిన తాను బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో ఆర్థోపె డిక్ విభాగంలో వైద నిపుణులుగా పని చేస్తున్నానన్నారు. ప్రతి నెల రెండు రోజులపాటు చిత్తూరు కొండారెడ్డిపల్లిలో ఉన్న శ్రేష్ట ఆసుపత్రిలో గత ఏడాది కాలంగా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొదటి, మూడవ బుధవారం రోబోటిక్ పద్ధతిలో మోకాళ్ళ మార్పిడి చేస్తామన్నారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా అధునాతనమైన పద్ధతిలో ఈ శాస్త్ర చికిత్సను అందిస్తామన్నారు. తన సొంత ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందించాలని తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్సలు అంది స్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని చిత్తూరు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవంకు అందరూ ఆహ్వానితులే

విశాలాంధ్ర-గుడిపాల : గుడిపాల మండలంలోని 197 రామాపురం రైల్వే స్టేషన్ సమీపాన వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి (కందగిరి) దేవస్థానమున శ్రీ చలిచీమల సుబ్రహ్మ ణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఏటా జరుపబడే పంగిని నెల పౌర్ణమి రోజున కల్యాణోత్సవం, రథోత్సవం కార్యక్రమాలు రేపు అనగా 24 /03/ 2024వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు అభిషేకంతో ప్రారం భమై 9గంటలకు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మ ణ్యస్వామి కళ్యాణో త్సవం మధ్యాహ్నం మూడు గంటల లోపు జరపబ డును మధ్యాహ్నం 12 గంటల కు ఓ.యం ప్రేమ్ కుమార్ మరియు ఓ.యం ధనలక్ష్మి ఆధ్వర్యంలో అన్న దానము జరుపబడును అనం తరం గిరి ప్రదక్షణ జరుగును కావున భక్తులు అందరూ విచ్చేసి ఆ సుబ్రహ్మణ్య స్వామి ఆశీ ర్వాదం పొందవలసిందిగా గుడి నిర్వహణ అధికారులు, సుబ్రహ్మణ్యం నాయుడు కోరుకుంటున్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళి

విశాలాంధ్ర- తిరుపతి : భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళు లు.23-3-2024 ఉదయం9:00 గంటలకు హాస్పిటల్ రోడ్డు చివర్లో ఉన్న "భగత్ సింగ్" "రాజగురు""సుఖ్ దేవ్" ల విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించిన తిరుపతి బాలోత్స వం నాయ కులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి బాలోత్స వం.ఆర్గనైజర్స్ మల్లారపు నాగార్జున, ఆకుల మల్లేశ్వరరావు, సుంకర రెడ్డెప్ప, పయ్యా వుల గురునాదం, ముని లక్ష్మీ, ఓ వెంక టరమణ, కడివేటి ముని రత్నం, రఫీ,ధారా రవికుమార్, కుప్ప స్వామి,సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సురుటుపల్లి ఆలయ హుండీ ఆదాయం 8,01548

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన హుండీ లెక్కింపులో 8,01548 రూపాయలు ఆదాయం ఆలయానికి వచ్చినట్టు దేవాదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.ఆలయంలో నంది మండపం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి టెంపుల్ ఇన్స్పెక్టర్ ఫణిరాజసయన,ఆలయ కార్యనిర్వ హణా ధికారి కోటి రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో హుండీ కానుకల సొమ్ము లెక్కింపు జరిగింది.ఆలయ సిబ్బందితో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన హుండీ లెక్కింపు సాయంత్రం నాలుగు గంటలకు కొనసాగింది.కాగా 72 రోజులు గాను ఆలయంలోనే హుండీల ద్వారా 7,98,570 రూపాయలు, అన్నదానము హుండీల ద్వారా మరో రెండువేల 978 రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి పేర్కొన్నారు.

## సదుం మండలంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం సభలు

విశాలాంధ్ర - సదుం : సదుం మండల పరిధిలో అమ్మగారిపల్లె, గొంగివారిపల్లె, తిమ్మానాయన పల్లె, నడిగడ్డ ,ఏరాతివారిపల్లె, చెరుకు వారిపల్లె ,బూరుగ మంద, జోగివారిపల్లె పంచాయతీలలో శనివారం మేము సిద్ధం... మా బూత్ సిద్ధం కార్యక్రమం వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య దర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల్లో అమలు చేయాల్సిన ప్రణాళిక గురించి బూత్ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు వివరించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజం పేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోవాలని చెప్పారు. ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నా యని చెప్పారు. ఈ కార్యక్రమంలో సదుం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి,, సదుం మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, జేసీఎస్ ఇంచార్జ్ ప్రకాష్ రెడ్డి, వైసీపీ సదుం మండల యూత్ కన్వినర్ వినోద్ కుమార్,చిత్తూరు జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ వెంకటస్వామి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి పుత్రాజు, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, సర్పంచులు నారాయణరెడ్డి, ఐశ్వర్య, వరలక్ష్మి, కళావతి, వెంకటరమణ, జగన్నాథం,మండల మరియు గ్రామ స్థాయి నాయ కులు, వాటర్ షెడ్ చైర్మన్లు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

: రీసెర్చ్ డీన్ ఆచార్య ఎస్ విజయభాస్కరరావు

**విశాలాంధ్ర- తిరుపతి :** విద్యార్థులు సమాజ సేవలో భాగంగా ప్రకృతిని పరిరక్షించే పౌరులుగా, కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలు, ఇతర సాంఘిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని ఎస్వీయూ రీసెర్చ్ డి.ఆచార్య ఎస్ విజయ భాస్కర రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాల పరిధిలో భౌతిక శాస్త్రం విద్యార్థులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11:30 వరకు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రతి నాలుగవ శనివారం పచ్చదనం పరిశుద్ధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా శనివారం భౌతిక శాస్త్ర విద్యార్థుల ఆధ్వర్యంలో సైన్స్ కళాశాల ఆవరణంలో ఉన్నటువంటి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు. తరగతి గది చుట్టూ కళాశాల ప్రాంతంలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని విద్యార్థులు చేత పరిశుభ్రం చేయించారు. విద్యార్థులు తరగతి గదిలోని జ్ఞానంతో పాటు ఇతర సాంఘిక సేవా కార్యక్రమాలు పరిజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే తులసి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పచ్చదనం పరిశుభ్రత అనే ఆరోగ్యం అనే అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఆర్ సెట్ కన్వీనర్ ఆచార్య బి. దేవప్రసాదరాజు, అకడమిక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఆచార్య ఆర్పి విజయలక్ష్మి పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో ఎన్నికల అధికారి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారి కేఆర్ బీ హెచ్ ఎన్ చక్రవర్తి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయ ఎనకు స్వాగతం పలికారు. చక్రవర్తి మొదట కుటుంబ సభ్యులతో కలసి రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## జనసేనానిని కలసిన వినుత కోటా

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా, ఆమె భర్త చంద్రబాబు శుక్రవారం జనసేనాని పవన్ కల్యాణ్ ను మంగళగిరి కేంద్ర కార్యాలయంలో కలిశారు. వినుత కోటా శ్రీకాళహస్తి టికెట్ ఆశించారు. అయితే టీడీపీ, జనపేన, బీజేపీ పొత్తు కారణంగా ఈ స్థానం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కేటాయించారు. దీంతో వినుత కోటా అసంతృప్తికి గురయ్యారు. ఈ విషయం పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో మంగళగిరికి వచ్చి మాట్లాడాలని వినుత కోటాను కోరారు. పవన్ కల్యాణ్ పిలుపు మేరకు వినుత కోటా, ఆమె భర్త చంద్రబాబు మంగళగిరికి వెళ్లారు. ఆయనతో తమ సమస్యను వివరించారు. కూటమి అధికారం లోకి వస్తే ఎమ్మెల్యే కంటే మంచి పదవి ఇస్తామని వినుతకు జనసేనాని హామీ ఇచ్చారు. ఇందుకు ఆమె సంతృప్తి చెందారు. రాష్ట్రం కోసం... పవన్ కోసం ఏ త్యాగానికైనా సిద్ధమని ఈ సందర్భంగా వినుత స్పష్టం చేశారు. భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన జనసే నానికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా వినుత కోటా తెలిపారు. మార్పు సాధించడానికి తనవంతు పాత్ర పోషిస్తానన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి ఓటెయ్యండి

**విశాలాంధ్ర - గూడూరు :** రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైసీపీకి ఓటెయ్యాలని డాక్టర్ మేరిగ రేవంత్ రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన వైసీపీ నాయకులతో కలిసి రెండవ వార్డు పరిధిలోని బనిగిసాహెబ్ పేట, సాధుపేట ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీచేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగనంత అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గూడూరులో మేరిగ మురళిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణా ధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్, ఎంపీపీ బూదూరు గురవయ్య, యువ నాయకులు కొండూరు సునీల్ రెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు, పూర్ణచంద్ర, సురేష్ రెడ్డి, షేక్ బాబు, అల్తాఫ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మాఫియాపై సీబీఐచే విచారణ జరపాలి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** డ్రగ్స్ మాఫియాపై సీబీఐచే విచారణ జరిపించాలని శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ నేతలు విదేశాల నుంచి డ్రగ్స్ మాఫియా నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ వైసీపీ నేతలవే నని ఆయన తెలిపారు. కూనం పూర్ణచంద్రరావు వైసీపీ సీనియర్ నేత అని... కూనం కుటుంబం మొత్తం వైసీపీ వ్యవస్థాపక సభ్యు లేనని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. బ్రెజిల్ దేశాధ్యక్షునికి విజయసాయి రెడ్డి ఎందుకు ట్వీట్ చేశారో తెలపాలన్నారు. సీబీఐ అధికారుల విధులకు ఏపీ ఉన్నతధికారులు ఎందుకు ఆటంకాలు కలిగిస్తున్నారో చెప్పాలన్నారు. టీడీపీ హయాంలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే... వైసీపీ ప్రభుత్వం లో డ్రగ్స్ సరఫరాలో మొదటి స్థానంలో ఉందంటూ సుధీర్ రెడ్డి ఎద్దేవా చేశారు. విశాఖపట్నంను జగన్ డ్రగ్స్ కాపిటల్ గా మార్చేశారన్నారు. 25వేల కిలోల డ్రగ్స్ కేసుకు సంబందించి సీబీఐ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## చాయాపురంలో శని త్రయోదశి పూజలు

- పెద్ద ఎత్తున శని భగవానునికి తైలాభిషేకాలు

**విశాలాంధ్ర - రామచంద్రాపురం :** మండలంలోని రాయలచెరువుకు సమీపంలోని చాయాపురంలో వెలసిన శనీశ్వర ఆలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చకులు ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శని త్రయోదశి సందర్భంగా శని భగవానునినీ ఉదయం ఐదు గంటలకి సుప్రభాత సేవతో మేల్కొలిపారు. నిత్య పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తైలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. శని గ్రహ దుష్ప్రభావం నుంచి విముక్తి పొందటానికి భక్తులు నువ్వులు స్వామివారికి నైవేద్యంగా సమర్పించి , దీపాలు వెలిగించారు . అనంతరం గణపతి హెూమం,నవగ్రహ దోష నివారణ, శాంతి హెూమాలు చేశారు. భక్త బృందంచే నిత్య అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అభయ హస్త ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. శనివారం రోజున శనీశ్వర భగవానునికి నువ్వుల తైలాభిషేకం నిర్వహించటంలో ఉన్న ప్రత్యేకతను అర్చకులు ఉంగరాల సుబ్రమణ్యం శర్మ భక్తులకు వివరించారు.శని ప్రభావం గురించి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సందేహ నివృత్తి చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు ప్రసాదం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వేణుగోపాలస్వామి ఆలయం వద్ద అన్నదానం

**విశాలాంధ్ర -కార్వేటినగరం :** కార్వేటి నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో శనివారం మధ్యాహ్నం తమిళనాడు రాష్ట్రం పల్లెపట్టు వాసులు వెంకట సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు వారికే అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు టీటీడీ ఆలయ అధికారి సురేష్ బాబు తెలిపారు.

## రక్తదానం ప్రాణదానమే

- అఖిలభారత చిరంజీవి యువత సభ్యులు తీగల చంద్రశేఖర్‌రావు

**విశాలాంధ్ర - గూడూరు :** రక్తదానం ప్రాణదానంతో సమానమని అఖిల భారత చిరం జీవి యువత సభ్యులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం గూడూరులో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా మెగాబ్రదర్స్ సేవాసమితి, అఖిలభారత చిరంజీవి యువత సభ్యులు తీగల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన అత్యవసర సమయాల్లో ప్రమాదాలకు గురైన వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమన్నారు. రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో రామ్ చరణ్ అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పేటేటి చంద్రనీల్, ఓంకార్, భాస్కర్, సాయి, కిరణ్, సూర్య, మోహన్, వసంత్, శివ, సాయి, తిరుపాల్ మెగాభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థులతో చంద్రబాబు సమావేశం

**విశాలాంధ్ర - వెంకటగిరి :** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులతో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కురుగొండ్ల రామకృష్ణ మరియు లక్ష్మీ సాయి ప్రియ శనివారం విజయవాడలోని %గా%1 కన్వెన్షన్ హాల్ నందు జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల ప్రచారం, ప్రభుత్వం వైఫల్యాలు, ప్రజల్లోకి తీసుకెళ్లడం, సామాజిక మధ్యామాల ద్వారా ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడం, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని ప్రజలకు చేరువ చేయడం వంటి కీలక అంశాలపై నాయకులకు దిశా నిర్దేశం చేసే అంశాల పైన జరుగు తున్న అభ్యర్థుల వర్క్ షాప్ లో రాష్ట్ర నేతలు, వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారితో కలిసి పాల్గొన్న వెంకటగిరి నియోజ కవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి కురుగొండ్ల లక్ష్మీసాయి ప్రియ.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

**విశాలాంధ్ర - వెంకటగిరి:** అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ వారి 93వ వర్ధంతి సందర్భంగా వారి చేసిన వీరోచిత పోరాటాలని యువకులకు తెలియజేస్తూ వాళ్ల మార్గంలో యువకులు నడవాలని సామ్రాజ్ వాద శక్తులు అయినా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాన్ని తెలియజేస్తూ అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది పాల్గొన్నవారు వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి జై కృష్ణ అధ్యక్షులు సాయికుమార్ కార్యవర్గ సభ్యులు కుమార్ శివ అజయ్ రాజు యువకులు పాల్గొని ఈ సందర్భంగా మజ్జిగని పంపిణీ చేశారు.

## ఏ పి ఇంజనీరింగ్ - ఫార్మసీ పి. జి. సెట్-2024

**విశాలాంధ్ర- తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో శ్రీ వేంకటే శ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపిపిజిఇసెట్-2024 షెడ్యూల్ ను యస్వీయూ ఉపకులపతి మరియు సెట్ ఛైర్మన్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి ఈ రోజు విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17/3/2024 తేదీన దినపత్రికల్లో ఏపిపిజిఇసెట్-2024 నోటిఫికేషన్ ప్రకటన వెలువడిందని, 2024 సంవత్సరానికి ఇంజనీరింగ్ ,ఫార్మసీ కోర్సుల్లో పి. జి. చేయదలచిన విద్యార్థులు ఎంట్రన్స్ రాయవలసి వుంటుందని , ఆ ఎంట్రన్స్ ఆన్లైన్ అప్లికేషన్లు 23/3/2024 నుండి 20/4/2024 వరకు పొంది, ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఏపిపిజిఇసెట్-2024 కన్వీనర్ ఆచార్య టి. రమాశ్రీ మాట్లాడుతూ ఏపిపిజిఇసెట్-2024 13 కోర్సులకు గాను ఎంట్రన్స్ పరీక్షలు 29/5/2024 నుండి 31/5/2024 వరకు జరుగుతాయని మరిన్ని వివరాలకు https://cets.apache.ap.gov.in వెబిసైట్ ను చూడవచ్చని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్వీయూరిజిస్ట్రార్ఆచార్యమహమ్మద్‌హుస్సేన్,ప్రిన్సిపాల్ఆచార్య పద్మనాభం పాల్గొన్నారు

## ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం కరీంనగర్ కు చెందిన ఏనుగుల కొమరయ్య దంపతులు రూ.లక్ష విరాళంగా అందించారు. ఆలయ అధికారులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర- తిరుపతి : ముంబాయికి చెందిన కమల్ ఝుంఝున్వాలా, బాల సుదర్శన్ రెడ్డి శనివారం బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం ఇచ్చారు. తిరుపతి బర్డ్ ఆసుపత్రిలో శనివారం ఉదయం దాతలు ఈ విరాళం చెక్కును బర్డ్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడప్పరెడ్డికి అందచేశారు.

## రామారెడ్డిపాలెంలో పోషణ్ పక్వాడా

విశాలాంధ్ర–చిల్లకూరు: రామారెడ్డిపాళెం గ్రామం అంగన్వాడీకేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడా కార్యక్రమంలో గర్భవతులకు మరియు బాలింతలకు ఆరోగ్య సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను సిడిపివో మహబూబి వివరించారు. సూపర్వైజర్ ఆదినారాయణమ్మ ,అంగన్వాడీలు మునికుమారి, మానస,కస్తూరమ్మ, నిర్మలమ్మ ,ఆశాలు ఆయా మంగమ్మ పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీలో మహిళలకు ప్రాధాన్యం

విశాలాంధ్ర వెంకటగిరి : - వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి ,తిరుపతి జిల్లా వైఎస్ఆర్పి అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డివైఎస్ఆర్ సీపీలో లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతి జిల్లా వైఎస్ఆర్పి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు . శనివారం పట్టణంలోని ఎనిమిదో వార్డు వైఎస్ఆర్పి నాయకురాలు జలగం కామాక్షి ఆధ్వర్యంలో ఆ వార్డుకు చెందిన పలువురు మహిళలు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అన్ని పథకాల్లో మహిళల పేరుమీదే ఇస్తున్నారని తెలిపారు. దీంతో మహిళలు స్పందిస్తూ వైఎస్సార్సీపీ విజయానికి డోఖా లేదని, వెంకటగిరి ఎమ్మెల్యే గా మిమ్మల్ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకునే బాధ్యత తీసుకుని వార్డ్ లో కష్టపడి పనిచేస్తామని ముక్తకంఠంతో హామీ ఇచ్చారు.

## బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి అండగా నిలబడండి

### -బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర–తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి అండగా నిలబడాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం విరూపాక్షపురం, కొత్తకండ్రిగలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పరిశోధకులు పరిశోధన అంశాలపై పట్టు సాధించాలి

### : ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. పద్మనాభం

విశాలాంధ్ర- తిరుపతి : నూతనంగా పరిశోధన కోర్సులలో చేరిన విద్యార్థులు పరిశోధన అంశాలపై జ్ఞానం, అవగాహనతో పట్టు సాధించాలని ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.పద్మనాభం సూచించారు. నూతనంగా పరిశోధనలో చేరిన విద్యార్థులు తమ పరిశోధన అంశాలతో పాటు ఇతర పరిస్థితులపై అవగాహనతో పూర్తిస్థాయిలో నూతన విష యాలను శోధించేందుకు తమ సమయాన్ని పూర్తిగా కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్యాం మోహన్ దేవిడ్ రాజు ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలోని 216 ఆర్థిక శాస్త్రం గ్యాలరీలో నూతన పరిశోధకులకు రీసెర్చ్ మెథడాలజీ పై వారం రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.పద్మనాభం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన పట్ల ప్రత్యేకమైన ఆసక్తిని, అభిరుచిని పెంపొందించుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్యామ్ మోహన్ దేవిడ్ రాజు మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు పరిశోధన అంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకునేందుకు పరిశోధనలు తమ యొక్క చాతుర్యాన్ని ప్రదర్శించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు పరిశోధన అంశాలను ఎన్నుకోవడంలో తమ యొక్క సొంత ఆలోచన ధోరణి పెంపొందించుకోవాలని కోరారు. పరిశోధనలలో విద్యార్థులు నిరంతరం నూతన విషయాలను తెలుసుకోవడంలో ఆసక్తిని ప్రదర్శించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో వారం రోజులపాటు రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి విద్యార్థులకు పరిశోధనా రంగంలో పరిపూర్ణ జ్ఞానాన్ని అందించిన శిక్షకులకు ప్రిన్సిపల్ ఆచార్య పద్మనాభం, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్యామోహన్ దేవిడ్ రాజు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్‌లోకి చేరుతున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజక వర్గంలోని వడమాలపేట మండల సిద్ధం అన్న నినాదంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో ముందడుగు వేస్తుంటే మీ వెంట రావడానికి మేము సిద్ధమే అంటూ టీడీపీ నాయకులు సైతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో అడుగులు కలుపుతున్నారు. శనివారం వడమాలపేట మండలం కాయంపేటకు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు కాయం బాబురెడ్డి మంత్రి ఆర్కేరోజా సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి పార్టీ కండువాను వేసి ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమం అందుతోందని, నియోజకవర్గంలో ఐదేళ్ల పాలనలో స్థానిక మంత్రి ఆర్కేరోజా పక్షపాత ధోరణిలో వ్యవహరించి టీడీపీ వారిని వేధించిన దాఖలాలు కూడా లేవన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లోను అందరికీ అండగా నిలిచి సహకారం అందించారన్నారు. ఇవంతా మనసును కదిలించడంతో మంచిచేసేవారికి అండగా ఉండాలని పార్టీలో చేరుతున్నానన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ జగనన్ను అనుసరిస్తూ తాను ముందుకు వెళుతున్నానన్నారు.

## ఘనంగా వేము కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండల సమీపంలోని పి కొత్తకోట వద్దగల వేము ఇంజనీరింగ్ కళాశాలలో 16వ వార్షికోత్సవాలను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ సుదర్శన్ రావు ముఖ్యఅతిథిగా , అమర్ రాజా కంపెనీ ప్రాసెస్ ఇంజినీరింగ్ మేనేజర్ సెంథిల్ కుమార్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. వేము కళాశాలలో మంచి వసతులు ఉన్నాయని కితాబునిచ్చారు.కళాశాలలో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ తమ కళాశాలలో అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లతో పాటు లేబరేటరీ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ అద్భుతంగా ఉన్నాయని విద్యార్థులకు అవసరమైన వాటి విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని, 16 సంవత్సరాల కాలంలో తమ కళాశాల సాధించిన ఘనత దీనికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కిలారి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటు తుపాకీ,సారా స్వాధీనం.. ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర–వెదురుకుప్పం: నాటు తుపాకీ, నాటుసారా స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్లు వెదురుకుప్పం ఇంచార్జి ఎస్సై వెంకటకృష్ణ శనివారం తెలిపారు.వివరాలలోకి వెళితే మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ పెద్ద బైలు గ్రామానికి చెందిన కామసాని మునిరెడ్డి కి 3 ఎకరముల వ్యవసాయ పొలం ఉంది. అడవిపందుల బెడద ఉందని నాటుతుపాకీ వాడుతున్న నేపధ్యంలో సమాచారం అందుకున్న పోలీసులు పట్టుకున్నారు. పొలంలో ఉన్న షెడ్డులో పరిశీలించగా నాటుసారా కూడా లభ్యమైందని వాటినిస్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## శ్రీరామలో ఘనంగా జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు కార్యక్రమను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట మండలం కరకంబాడి - తిరుపతి రహదారి శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సును శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి ఐఐటి డిపార్ట్మెంట్ ఆఫ్ ఇ.ఇ.ఇ. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు జ్యోతి విద్యార్థులకు ఐ ఓ టి, క్లౌడ్ కంప్యూటింగ్ , సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ , పవర్ సిస్టమ్స్, రోబోటిక్స్ , సిగ్నల్ ఇమేజ్ ప్రాసెసింగ్ ఎంబెడెడ్ సిస్టం అంశాలపై పేపర్ ప్రజెంటేషన్ టెక్నికల్ క్విజ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ విభాగాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమయ్యే కార్యక్రమాలు చేయడంలో శ్రీరామ కళాశాల ముందంజలో ఉంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యం వెలికి తీయడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామ సుబ్బారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ త్రివిక్రమ్, కన్వీనర్ డాక్టర్ లలిత, వివిధ విభాగాధిపతులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో కామ్రేడ్ వెదవర్తి సుందరరామిరెడ్డి భవనం నందు శనివారం సిఐటియు మండలకార్యదర్శి శివకవి ముకుంద ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్థంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముకుందా మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని అన్నారు. ప్రజలకోసం 23 సంవత్సరాల వయసులోనే తన ప్రాణాలు కోల్పోయారు అని తెలిపారు.దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తా అన్న మోడీ ఈరోజు దేశంలో ప్రభుత్వ సంస్థలను ఆదాని అంబానీ టాటా వాళ్లకు దేశ సంపదను అమ్మేస్తున్నాడు అని ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు చంద్రకళ,విజయలక్ష్మి డివైఎఫ్ఐ నాయకులు ప్రతాప్,ముఠా వర్కర్స్ నాయకులు వేలు, సుధాకర్, రమేష్, సుబ్రహ్మణ్యం, వెంకయ్య,గోపాలు తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర–కోట: కోట పట్టణ పరిధిలోని శ్యామసుందరపురం గ్రామానికి చెందిన షేక్ జరీనా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండంతో శ్రీ షిరిడి సాయి అక్షయ సేవాసమితి దాతృత్వంతో ఆసంస్థ చైర్మన్ అల్లం రమణయ్య ఆమె వైద్య ఖర్చులకు గాను భర్త షేక్ యస్ దాని బాషా చేతికి పదివేల రూపాయల చెక్కును శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చండి

**– ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డికి ఏపీయూడబ్ల్యూజె వినతి**

**విశాలాంధ్ర– తిరుపతి :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కారానికి, సంక్షేమానికి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నరేంద్రలు కోరారు. మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి, దేశవ్యాప్త జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం ను పురస్కరించుకుని శనివారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డినీ ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృంద సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. వాటిని పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. దేశంలో వర్కింగ్ జర్నలిస్టులు కోరుతున్న విధంగా మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. జర్నలిస్టులు మీడియా సంస్థల భద్రతకు జాతీయస్థాయిలో ఒక చట్టం తీసుకురావాలని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మబ్బు నారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శి తారక, కోశాధికారి చంద్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, లావణ్య, రాజు, సుబ్రమణ్యం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### పల్లి కొండేశ్వరస్వామిసేవలో

## తమిళ సినీ కామెడీయాక్టర్ సెంథిల్

**విశాలాంధ్ర– సత్యవేడు:** సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయాన్ని తమిళ ప్రముఖ సినీకామెడీ యాక్టర్ సెంథిల్ కుటుంబ సభ్యులతో శనివారం సందర్శించారు.ఈ నేపథ్యంలో కామెడీ యాక్టర్ సెందిల్ను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఘనంగా ఆహ్వానం పలికారు.తదనంతరం కామెడీ యాక్టర్ సెంథిల్ తన సతీమణి కలైచెల్వి,కుటుంబ సభ్యులతో కలిసి తొలత శ్రీ మరగదాంబిక సమేత వాల్మీకేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం దక్షిణామూర్తి దర్శించుకున్నారు. తదనంతరం శ్రీపల్లికొండేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో కామెడీ యాక్టర్ సెంథిల్ దంపతులను ఆలయ అర్చకులు రుద్రమూర్తి శర్మ వేదమంత్రోచ్చరణాల మధ్య ఆశీర్వదించారు.అనంతరం ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి కామెడీ యాక్టర్ సెంథిల్ కు పూలమాలవేసి తీర్థ ప్రసాదాలను అందిం చారు .కాగా తమిళ సినీ రంగంలో కామెడీ యాక్టర్ గా తమిళ సినీ ప్రేక్షకుల మనసులను దోచుకున్న సెందిల్ ఇప్పటివరకు 1400 చిత్రాల్లో కామెడీ సన్నివేశాల్లో నటించినట్టు ఈ సందర్భంగా కామెడీ యాక్టర్ సెంథిల్ పేర్కొన్నారు.కరగాటకారన్ వంటి చిత్రాల్లో కామెడీ యాక్టర్గా నటించడంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.గత 50 ఏళ్లుగా తమిళ సినీ రంగంలో వివిధ చిత్రాల్లో నటిస్తూ కామెడీలో తనకు సాటి ఎవరూ లేరన్న రీతిలో తమిళ సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూర గోన్నారు .

### శ్రీసిటీలో అలరించిన శ్రీనివాస కళ్యాణం హరికథాగానం

**విశాలాంధ్ర– సత్యవేడు:** తిరుపతి తిరుమల దేవస్థానం (టీటీడీ) సౌజన్యంతో శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం హరికథాగానం భక్తులను ఎంతగానో అలరించింది.టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ కు చెందిన హరికథా కళాకారిణి శ్రీమతి మంజుల,వాయిద్య బృందం పురుషోత్తం (కీ బోర్డు),బుజ్జి (తబలా), శ్రీనివాసులు (శృతి) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీనివాస కళ్యాణం లోని వివిధ ఘట్టాలను పాటలు,అద్భుత హావభావాలతో వివరిస్తూ సాగిన హరికథాగానం భక్తులను తన్మయత్వానికి గురి చేసింది.ఈ కార్యక్రమంలో శ్రీసిటీ మరియు పరిశ్రమల ఉద్యోగులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ,అన్నప్రసాదాలు అందజేశారు.

### భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటియుసి ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**విశాలాంధ్ర– తిరుపతి :** విప్లవ వీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటియుసి ఆధ్వర్యంలో తిరుపతి నగరం అన్నమయ్య సర్కిల్ వద్ద నుండి ఎంజీఎం స్కూల్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. కాగడాల ప్రదర్శన ర్యాలీలో భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, మతోన్మా దం నశించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భగత్ సింగ్ బాటలో యువత నడవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేయడం జరిగింది.

### తాగునీటికి సమస్య పరిష్కారానికి

## ముందస్తు చర్యలు చేపట్టండి

**– జిల్లా కలెక్టర్**

**విశాలాంధ్ర –చిత్తూరు:** జిల్లాలో వేసవి నేపథ్యంలో ఎటువంటి తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని, ఏవైనా ప్రాంతాలలో నీటి ఎద్దడి తలెత్తే పరిస్థితి ఉంటే వెంటనే పరిశీలించి అంచనా ప్రతిపాదన లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, ఏఈ లు ఇతర నీటి సరఫరా వ్యవస్థకు సంబంధి ంచిన అధికారులతో రానున్న వేసవి కాలం నాదృష్టిలో పెట్టుకొని జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అదేవి ధంగా వారం లోపల జిల్లాలో ఉన్న నీటి నిల్వల గురించి చెరువుల లోను, గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన వనరులలో ఉన్న పరిస్థితి నెలరోజుల వరకు చేపట్టాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వనరును తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఈ నివేదికలు పంపి చేపట్టాల్సిన చర్యలు గురించి చర్యలు తీసుకోవ డానికి వీలు ఉంటుందని అన్నారు. గ్రామీణ నీటి సరఫరాకు మరియు పట్టణ నీటి సరఫరాకు సంబంధించిన వనరులు పనిచేస్తున్నవి, ఏవైనా రిపేర్లు చేయాల్సి ఉంటే వాటికి సంబంధించి అంచనాలు రూపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పట్టణాల వారీగా నీటి లభ్యత గురించి ప్రశ్నించారు.అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో జిల్లా పంచా యతీ అధికారిని, జడ్పీ సీఈవో, నీటిపారుదల శాఖ అధికారులతో బోర్లు ఇతర నీటి సరఫరా వ్యవస్థకు సంబం ధించిన వ్యవస్థలు ఏ విధంగా ఉన్నా యని ప్రశ్నించారు. జిల్లాలో మొత్తం వనరు లను పరిశీలించాలని మంచి నీటి సరఫరా వ్యవస్థకు తప్ప ఇతరత్రా అవసరాలకు ఎక్కడైనా నీరు ఇస్తుంటే వాటిని ఆపుచేసి తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నా రు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 4122 మైనర్ ఇరిగేషన్ చెరువు లలో నీటి నిల్వలు ఏ విధంగా ఉన్నాయని ప్రశ్నించారు. నియోజక వర్గాల వారీగా మండలాలలో ఉన్న పరిస్థితి గురించి రివ్యూ నిర్వహించి మొత్తం వ్యవస్థ ద్వారా నీటిని అందిస్తున్న వనరులు, అవి పని చేస్తున్న విధానం గురించి నివేదిక సమర్పించి అవసరమైతే ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు చేయించుకుని ప్రజలకు ఎట్టి పరిస్థితులను నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి వన రును తనిఖీ చేయాల్సిన బాధ్యత అధికారు లపై ఉందనన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో చిత్తూరు నుంచి జడ్పీ సీఈఓ గ్లోరియా, డిపిఓ లక్ష్మి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈరామయ్య, ఇరిగేషన్ ఈఈనాగ భూషణం తదితరులుపాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూపులు ఏర్పాటు చేయండి

**– రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్**

**విశాలాంధ్ర– తిరుపతి :** ప్రతి బూత్ లెవెల్ ఆఫీసర్లు తమ పరిధిలో బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూపులను ఏర్పాటు చేయాలని, దీని వలన పోలింగ్ నిర్వహణ ప్రక్రియకు సహాయకారకంగ వుంటుందని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు సూచించారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో శనివారం బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల విధులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ మాట్లాడుతూ తిరుపతి పరిధిలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ తప్పనిసరిగా తమ విధులు పక్కగా నిర్వహించాలన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు అందరూ తాజా ఓటర్ జాబితా మేరకు తమ రిజిష్టర్లను అప్డేడ్ చేయాలన్నారు. ముఖ్యంగా ప్రతి బి.ఎల్.ఓలు తమ పరిధిలో స్వీప్ యాక్టివిటి చేయాలన్నారు. బూత్ లెవల్ అవేర్నేస్ గ్రూపులను ఏర్పాటు చేయాలని సూచించారు. బి.ఎల్.ఓలు తమ ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీలు చేపట్టడం చేయాలని, ప్రజలకు ఓటు విలువపై అవగాహన కల్పించి పోలింగ్ నమోదు పెరిగేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా పోలింగ్ నిర్వహించే సెంటర్లలో అవసరమైన సదుపాయాలు ఉన్నాయా అని సరి చూసుకోవాలని, ఏవైనా తక్కువ అయితే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. జరగబోవు ఎన్నికల్లో ఎలాంటి అలసత్వం లేకుండా సజావుగా సాగేందుకు ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఆఫీసర్లు చిత్తశుద్ధితో కృషి చేయాలని తిరుపతి రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ ఐఏఎస్ సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అదనపు రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమ రయ్య, తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకట సూర్యనారాయణరెడ్డి, ఎలక్షన్ స్పెషల్ ట్రైనీ చంద్రమౌళి పాల్గొన్నారు.